క్లుప్తంగా

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ముండ్లమూరు: మండలంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ శంకరరావు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. మండలంలో నెలాఖరుకు 173 ఇళ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. 173 మందిలో ఇంటి నిర్మాణం మొదలు పెట్టిన వెంటనే సిమెంట్, ఇనుము అందజేయాలన్నారు. హౌసింగ్ ఏఈ హనుమంతరావు, ఈసీ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..

పుల్లలచెరువు: గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఈవోఆర్డీ శరత్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్లాస్టిక్ నిషేధంపై గ్రామాల్లో కార్యదర్శి బాలునాయక్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. దుకాణ యజమానులతో ఈవోఆర్డీ శరత్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్లాస్టిక్ వస్తువుల వాడకం వద్దని, దానితో ఎన్నో ప్రమాదకర ఫలితాలు ఉన్నాయని, క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వాటిని సాధ్యమైనంత వరకు వాడకుండా చూడాలన్నారు. ప్రభుత్వానికి చెల్లించే పన్నులు కూడా ఆన్‌లైన్‌లో చెల్లించాలని తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కురిచేడు: మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కుసుమకుమారి తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

జీరో బ్యాలెన్సుతో బ్యాంకు ఖాతా

కురిచేడు: ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్‌లో జీరో బ్యాలెన్సుతో కొత్త ఖాతాలు ప్రారంభిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ తెలిపారు. స్థానిక పీడీసీసీ (సొసైటీ) బ్యాంకులో మండలంలోని ప్రజలతో పాటు దొనకొండ మండల ప్రజలకు కురిచేడు బ్యాంకు శాఖా కార్యాలయంలో ఖాతాలు తెరుస్తున్నట్లు చెప్పారు. పీఎంఎస్‌బీవై స్కీం సౌకర్యం ఉన్నట్లు చెప్పారు. ఈ స్కీమ్‌నకు మొదటి సంవత్సరం ప్రీమియం బ్యాంకు చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ పథకం ఈ నెలాఖరు వరకు ఉంటుందని, కావాల్సిన వారు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, లేక రేషన్‌కార్డు, లేక ఓటర్‌ఐడీ కార్డు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు తీసుకు రావాలని కోరారు. 12 సంవత్సరాల పిల్లలకు కూడా ఖాతాలు ఇస్తున్నట్లు తెలిపారు. రెండు మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా శారదామాత జయంతి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని శ్రీరామకృష్ణ ధ్యాన మందిరంలో బుధవారం శారదామాత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధ్యాన మందిరం నిర్వాహకులు పి.హనుమంతారెడ్డి మాట్లాడుతూ శారదా మాత జీవితం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఆమె ఆదర్శవంత ఆధ్యాత్మిక జీవితాన్ని గడిపారన్నారు. సుప్రభాతం, గాయత్రి చాలీసా, శారదాదేవిపూజ, భజన, వంటి భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. విశ్రాంత అధ్యాపకుడు రాఘవరావు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

గుంటిగంగ ఆలయ పూజారి తొలగింపు

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గుంటిగంగా భవాని ఆలయ పూజారి సాంబశివరావును తొలగిస్తున్నట్లు ఆలయ ఈఓ కార్తీక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంబశివరావు ఆలయ నిబంధనలు అతిక్రమించడంతో గతంలో రెండు పర్యాయాలు నోటీసులు జారీ చేశామన్నారు. ఆ నోటీసులకు ఎలాంటి సమాధానం ఇవ్వక పోగా ఆలయానికి వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలిగించడంతో పాటు మరో పూజారిని అడ్డుకుంటున్నందున క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సాంబశివరావును తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. అతని స్థానంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదే సామాజిక వర్గానికి చెందిన మెట్టెల బాలరాజును నియమించారు.

ఆయోధ్య రాముని అక్షతల శోభాయాత్ర

పుల్లలచెరువు: ఆయోధ్య రాములోరి అక్షతల శోభయాత్రను పుల్లలచెరువులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయోధ్య నుంచి వచ్చి అక్షతలను కలశాలతో కలిపి భక్తులు గ్రామ పురవీధుల నుంచి జై శ్రీరాం అంటూ మంగళ వాయిద్యాల మధ్య శోభయాత్ర నిర్వహించి అనంతరం రామాలయంలో రాములోరి అక్షింతలు కలిపి విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి అక్షతలు పంపిణీ చేశారు. సభ్యులు జానకి రఘు, జి.గురునాథం, గజ్వల్లి శ్రీనివాసరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయినులు



గొట్లగట్టులో సావిత్రిబాయికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



దర్శి: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మార్కాపురం టౌన్: తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి పూలే ఎనలేని సేవలందించారని స్థానిక బాలుర జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎం.చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సేవలను కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయభారతి, ఉమాదేవి, ఎలిజబెత్‌రాణి, భారతి, సునీత, సరిత, సాధన, జాహ్నవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

గిద్దలూరు రూరల్: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పట్టణంలోని బీసీ సంఘాల నాయకులు బుధవారం పాములపల్లె గేటు సమీపంలోని సావిత్రి బాయి పూలే విగ్రహం వద్ద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకుడు కంచర్ల కోటయ్య గౌడ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలూ శ్రమించే మహోన్నత వ్యక్తిత్వం ఆమెదన్నారు. ఆమెను స్మరించుకోవడం అందరి అదృష్టంగా భావించాలన్నారు. బీసీ నాయకులు బాలచెన్నయ్య, తొండమల్లు బ్రహ్మం, తూర్పునాటి గోపాల్, మేకల బయ్యన్న యాదవ్ పాల్గొన్నారు.

బీసీ భవన్‌లో..

స్థానిక బీసీ భవన్‌లో జ్యోతిబా పూలే చిత్రపటానికి బీసీ(బ్రిలియంట్ కమ్యూనిటీ) అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీఎల్పీ యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో మహిళా చైతన్యం కోసం, వారి ఉన్నతి కోసం తన భర్త జ్యోతి రావు పూలే స్ఫూర్తితో జ్యోతిబా అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు రంగస్వామి గౌడ్, అచ్చయ్య వాల్మీకి, చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, శివప్రకాష్, రామకృష్ణయాదవ్, వెంకటేష్, షేక్ ఆషియా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి జయంతి

కొనకనమిట్ల: స్త్రీ అభ్యుదయానికి, బాలికల విద్యకు శ్రీకారం చుట్టిన ధీరోధాత్రి సావిత్రి బాయి పూలే అని గొట్లగట్టు కేజీబీవీ ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ, జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి కొనియాడారు. బుధవారం సావిత్రిబాయి జయంతిని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, సతీ సహగమనాన్ని రూపు మాపేందుకు సావిత్రిబాయి అవిరళ కృషి చేశారని విద్యార్థులకు వివరించారు. పలువురు బాలికలు సావిత్రిబాయి వేషధారణలో పాఠాలు బోధించారు.

దర్శి: నియోజకవర్గం బహుజన ఉద్యోగుల సంఘం ప్రతినిధి కొడవటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి తూర్పువీరాయ పాలెం ప్రీ హైస్కూల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు రవిబాబు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. పాఠశాలలో ఉపాధ్యాయిను అశ్వని, ఎస్కే మస్తాన్ బీలను పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు బి.నాగార్జున విక్రమ్, ఎం.శ్రీనివాస రావు, సీహెచ్‌వీ ఆంజనేయులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: సామాజిక విప్లవకారి సావిత్రీబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని దళిత బహుజన రీసోర్స్ సెంటర్ జిల్లా కార్యదర్శి దార్ల కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని వేంపాడు ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె సమాజానికి సేసిన సేవలను హెచ్‌ఎం సుభాషిణి వివరించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయిలను సన్మానించారు. డీబీఆర్‌సీ ఏరియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకటరావు, ఉపాధ్యాయులు రవీంద్ర, గ్రామ పెద్దలు రామకృష్ణ, సుబ్బయ్య పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని మరిచిపోవద్దు



నాగెళ్లముడుపులో పింఛన్ అందిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, సర్పంచ్



ముండ్లమూరు: నూతన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ రత్నరాజు



పింఛన్ అందిస్తున్న ఎంపీపీ, తహసీల్దార్

దొనకొండ: ముఖ్యమంత్రి జగనన్న పేద, బడుగు, బలహీన వర్గాలైన అర్హులకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారని, అలాంటి ముఖ్యమంత్రి జగనన్నను ఎప్పుడూ మరిచి పోవద్దని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పెన్షన్ పెంపు ఉత్సవాలు ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు, ఆయన గతంలో చేపట్టిన పాదయాత్రలో ఇచ్చిన హామీలు పూర్తి చేశారని గుర్తు చేశారు. రూ.2 వేల నుంచి ఐదు సంవత్సరాల్లో రూ.3 వేలకు పింఛను పెంచారని, అలాంటి ముఖ్యమంత్రిని మనం మరిచి పోవద్దన్నారు. రాష్ట్రం నాడు ఎలా ఉండేది, నేడు ఎలా ఉందని వివరించారు. మండలంలో 5791 అన్ని రకాల పింఛన్లు ఉన్నాయని, నేడు 300 నూతన పింఛన్లు మంజూరైనట్లు ఎంపీపీ తెలిపారు. అనంతరం నూతన పింఛన్లను లబ్ధిదారులకు ప్రజాప్రతినిధులు, అధికారులు పంపిణీ చేశారు. తహసీల్దార్ ఎం.సువర్ణ, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ పాల్గొన్నారు.

ముండ్లమూరు: పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి అన్నారు. నూతనంగా వైఎస్సార్ పెన్షన్ కానుక మంజూరైన 59 పింఛన్‌లను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజుతో కలిసి ఆమె పంపిణీ చేశారు. ఇచ్చిన మాటను నెరవేర్చడంలో జగనన్నకు ఎవరూ సాటి లేరన్నారు. అనంతరం మూడు వేల పింఛన్‌ను నూతన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, మండల ప్రత్యేకాధికారి పీవీ రమణ, ఎంపీడీఓ శంకరరావు, జూనియర్ అసిస్టెంట్ కరుణాకర్ పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

● ఎంపీపీ భూలక్ష్మి, రామసుబ్బారెడ్డి

తర్లుపాడు: ఎన్నికల ముందు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 3 వేల రూపాయల పింఛను అమలు చేశారని ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి పేర్కొరు. మండలంలోని నాగెళ్లముడుపులో పింఛన్ల పెంపు ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక పింఛన్ల పంపిణీలో విప్లవాత్మక మార్పులు తెచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వాలకు, ప్రస్తుత ప్రభుత్వానికి తేడాను గమనించాలని ప్రజలను కోరారు. నూతనంగా మంజూరైన పింఛన్లను ఎంపీడీఓ నరసింహులు, సర్పంచ్ బాల సుబ్బమ్మ, వైస్ ఎంపీపీ కె.సుజాత చేతులమీదుగా అందించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు రామిరెడ్డి, మీరయ్య, రమణారెడ్డి, ఎంపీటీసీలు పార్వతీ రమేష్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, స్థానిక వైస్ సర్పంచ్ వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల వైస్ సర్పంచ్‌లు గుమ్మ రాజేంద్రప్రసాద్, వెన్న సత్యనారాయణరెడ్డి, నాయకులు బాలగురవారెడ్డి, అంజయ్య, కాశయ్య, మందా కొండారెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం



మార్కాపురం: వైద్య శిబిరంలో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న ప్రజలు



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్



పొదిలిలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

మార్కాపురం టౌన్: రాష్ట్రంలోని ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. బుధవారం ఒకటో సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతలో భాగంగా ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు ఇంటివద్దకే వైద్యసేవలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని కొనియాడారు. సీనియర్ మెడికల్ ఆఫీసర్ రాహుల్, ఏఎంసీ చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి, కమిషనర్ రవీంద్ర, మేనేజర్ శ్రీనివాసన్, కౌన్సిలర్లు పుష్పలత కిట్టు, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక ఒకటో సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే జిల్లా అధికారిణి డాక్టర్ భగీరథ వైద్య శిబిరాని ప్రారంభించారు. 400 మందికి పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యశ్రీ కార్డులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ డానియేల్ జోషేఫ్, సీడీపీఓ సుధమారుతి, మెడికల్ ఆఫీసర్లు, స్పెషలిస్టు డాక్టర్లు, సచివాలయం సిబ్బంది, ఏఎన్‌ఎం విజయ, వైఎస్సార్ సీపీ నాయకుడు జి.చెన్నారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, జి.వినోద్ పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న లక్ష్యం అందరికీ నాణ్యమైన వైద్యం దక్కడమే.. అని నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్–2 కార్యక్రమాన్ని ఆయన బుధవారం పట్టణంలోని నంద్యాల రోడ్డు పీహెచ్‌సీలో ప్రారంభించారు. వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామ కృష్ణ, కాతా దీపిక, కమిషనర్ వై.రామకృష్ణయ్య, డాక్టర్లు సుమయా, షరీఫ్, వైఎస్సార్ సీపీ నాయకులు ఈశ్వర్‌నాయుడు, షేక్ మస్తాన్‌వలి, దమ్మాల జనార్దన్, శ్రీరాములు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

● సబ్ కలెక్టర్ రాహుల్ మీనా



అర్ధవీడులో సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

అర్ధవీడు (కంభం): సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయాన్ని బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్పందన రిజిస్టర్, మూవ్‌మెంట్ రిజిస్టర్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అర్ధవీడు వైద్యశాలలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, హౌసింగ్ సిబ్బంది కంభం నుంచి విధుల నిర్వహించడం, రోడ్ల నిర్మాణం, కాకర్లలో అన్యాక్రాంతానికి గురవుతున్న త్యాగరాజు స్వామి భూములకు సంబంధించి పలువురు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రాలు అందజేశారు. కాకర్ల గ్రామంలోని భూములను రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఎంపీడీఓ మస్తాన్ వలి, తహసీల్దార్ అత్తార్ నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం



విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వెంకటనాయుడు

కొమరోలు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యతం ఇస్తోందని జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు అన్నారు. మండలంలోని రాజుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం జగనన్న గోరు ముద్ద, అమ్మఒడి, నాడు–నేడు పథకం ద్వారా తరగతి గదుల రూపురేఖలు మార్చాన్నారు. వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ, ఎంపీటీసీ షేక్ సుభాని, తిరుమలరాజు పాల్గొన్నారు.

కొమరోలు: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకుని ఉల్లాసంగా, ఉత్సాహంగా ఆడాలని జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు తెలిపారు. మండలంలోని పొట్టిపల్లెలో సంక్రాంతి పండగను పురస్కరించుకుని గిద్దలూరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆయన రిబ్బన్ కట్ చేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. వైస్ ఎంపీపీ షేక్ మౌలాలీ పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి కృషి

మార్కాపురం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రధానమంత్రి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ మండల స్థాయి సమావేశాన్ని ఎంపీడీఓ తోట చందన ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. సచివాలయాల కార్యదర్శులను ఉద్దేశించి ఎంపీడీఓ మాట్లాడుతూ.. మండలంలోని పెద్దనాగులవరం, జమ్మనపల్లిలో ఎస్టీ ఆవాసాలను గుర్తించి వివరాలు సేకరించాలని సూచించారు. ఆధార్‌కార్డు, జాబ్‌కార్డు, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్లు లేని ఎస్టీలను గుర్తించి, వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. డీటీ పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజ



పూజలకు హాజరైన వైఎస్సార్ సీపీ నాయకులు

దర్శి: పట్టణంలో వైఎస్సార్ సీపీ నియోజక వర్గ కార్యాలయ భవన నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు. పొదిలి రోడ్డులోని గౌతమి కళాశాల పక్కన విశాలమైన స్థలంలో భూమి పూజను వేద మంత్రాల నడుమ పండితులు చేతుల మీదుగా ప్రత్యేక పూజలతో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు కొబ్బరికాయలు కొట్టి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్‌ఎం బాషా, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, కౌన్సిలర్ మేడం మోహన్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రగిరి గురవారెడ్డి, నాయకులు కర్ణా భాస్కర్‌రెడ్డి, సందిరెడ్డి, నరేంద్రరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెన్నపూస బాపిరెడ్డి, మేడగం పుల్లారెడ్డి, కొల్లా ఉదయభాస్కర్, రహమ్‌తుల్లా, ఇరుగుల శ్రీనివాసరెడ్డి, ముప్పరాజు రవి, నాగూర్ వలి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, పుల్లారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆవుల శివారెడ్డి, ఉడుముల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని క్లబ్ రోడ్డులో చక్రాలపై కూర్చుని భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగించే ఓ అనాథ మృతి చెందాడు. ఆ శవానికి బుధవారం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ సంఘ సేవకుడు బీఎస్ నారాయణరెడ్డి దగ్గర ఉండి అంత్యక్రియలు చేశారు.

దర్శి: మానవత సభ్యులు అనాథ వృద్ధుడి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. వెంకటాయలం పల్లి గ్రామం వద్ద కాశీ నాయన ఆశ్రమంలో అనాథ వృద్ధుడు మృతి చెందాడు. పార్థసారథి, వాసుదేవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వేణులు అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రతిభ వెలికి తీసేందుకే ఆడుదాం ఆంధ్రా

● క్రికెట్ పోటీలు ప్రారంభించిన సబ్ కలెక్టర్



అర్ధవీడు: క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్ మీనా

అర్ధవీడు (కంభం): గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం వేదికలాంటిదని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని వారికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మస్తాన్ వలి, తహసీల్దార్ అత్తార్ నాయబ్ హుస్సేన్ పాల్గొన్నారు.

బేస్తవారిపేట: మండలంలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు బుధవారం నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీల్లో యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పిటికాయగుళ్ల, బేస్తవారిపేట జెడ్పీ హైస్కూల్ ఆవరణలో జరిగే పోటీలను ఎంపీడీఓ పార్వతి, పూసలపాడులో పోటీలను తహసీల్దార్ డీవీబీ వరకుమార్ పరిశీలించారు.

ముండ్లమూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం.. ఆంధ్రా ఆటల పోటీలతో యువతలో నూతనోత్సాహం నెలకొందని ఎంపీడీఓ శంకరరావు తెలిపారు. మండలంలోని మారెళ్ల, ఈదర, ముండ్లమూరు గ్రామాల్లో జరుగుతున్న ఆడుదాం.. ఆంధ్రా ఆటల పోటీలను ఆయన బుధవారం పరిశీలించారు.



బేస్తవారిపేట: కబడ్డీ ఆడుతున్న యువకులు



ముండ్లమూరు: మారెళ్లలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



